ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 07.07.2024 సమయం:

12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచ ప్రఖ్యాత జగన్నాధ రధయాత్ర ఒడిశాలోని పూరీలో ఈరోజు జరుగుతోంది. ఈ సందర్భంగా దేశ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపటి నుంచి రష్యా , ఆస్ట్రియాలో మూడు రోజుల అధికార పర్యటనకు బయలుదేరతారు.
3. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, తూర్పు రాజస్థాన్, అరుణాచల్, అస్సాం, మేఘాలయ, మధ్య మహారాష్ట్ర, దక్షిణ కర్ణాటకలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో ఉత్తరాఖండ్‌లో కొనసాగుతున్న చార్ ధామ్ యాత్రను ఈరోజు రద్దు చేశారు.
4. పురుషుల క్రికెట్‌లో జింబాబ్వేతో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ-20 సిరీస్‌లో భాగంగా హరారేలో ఈరోజు సాయంత్రం రెండవ మ్యాచ్ జరుగుతుంది.

## ODISHA-RATHYATRA

ఒడిశాలోని పూరీలో జగన్నాథుడు, బలభద్రుడు, దేవి సుభద్ర, సుదర్శన భగవానుల ప్రపంచ ప్రఖ్యాత జగన్నాథ రథయాత్ర ఈరోజు పూరీలో జరుగుతోంది. పూరీలోని గ్రాండ్ ట్రంక్ రోడ్ భక్తులతో జన సందోహంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది భక్తులను ఆకర్షిస్తున్న ఈ వార్షిక ఉత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొంటున్నారు. ఉత్సవాలు సజావుగా సాగేందుకు, అలాగే రాష్ట్రపతి పర్యటన నిమిత్తం ఒడిశా ప్రభుత్వం అన్ని

ఏర్పాట్లు చేసింది. సుమారు 10 నుంచి 15 లక్షల మంది భక్తులు ఈ యాత్రలో పాల్గొంటారని అంచనా, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు 180 ప్లాటున్ల సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. కృత్రిమ మేధతో కూడిన సిసిటివి కెమెరాలను కూడా ఏర్పాటు చేశారు. రథయాత్ర సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు, రేపు రెండు రోజుల పాటు సెలవు ప్రకటించింది. జగన్నాథుడు, బలభద్రుడు, దేవి సుభద్ర, సుదర్శన్ భగవానుల రథయాత్ర సాధారణంగా ఒక రోజు పాటు జరిగే కార్యక్రమం, కానీ ఖగోళ సమయాల కారణంగా ఈ సంవత్సరం రెండు రోజుల పాటు కొనసాగుతుంది. రథాలు శ్రీ జగన్నాథ దేవాలయపు సింహద్వారం ముందు ఉంచి, తర్వాత శ్రీ గుండిచా ఆలయానికి తీసుకెళ్తారు, అక్కడ ఒక వారం పాటు నిలుపుతారు. ఈ రోజు మధ్యాహ్నం అన్ని పూజలు ముగిసిన తర్వాత భక్తులు రథాన్ని లాగనున్నారు. ఈ సంవత్సరం, రథయాత్ర తో పాటు 'నబజౌబన్ దర్శనం', 'నేత్ర ఉత్సవ్' వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఎనిమిది రోజుల తర్వాత రథాన్ని తిరిగి తీసుకురావడంతో రథ యాత్ర ముగుస్తుంది.

NSD

## RATH YATRA- PREZ- VICE PREZ- PM

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు జగన్నాథుని పవిత్ర రథయాత్ర సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ సుఖశాంతులు, శాంతి, శ్రేయస్సు కలగాలని జగన్నాథుడిని ప్రార్థిస్తున్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సామాజిక మాధ్యమం ద్వారా తెల్పారు. జగన్నాథ రథయాత్ర చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉందని, ప్రాచీన భారతీయ సంప్రదాయాల్లో ప్రజలలో భక్తి, ఐక్యతను పెంపొందిచడంలో ఈ యాత్ర ప్రముఖ పాత్రను పోషించిందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ అన్నారు. జగన్నాథుని ఆశీస్సులు దేశంపై నిరంతరం ఉండాలని ప్రార్థిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సామాజిక

మాధ్యమాలలో తన భావాలను పంచుకున్నారు.

NSD

**GUJ-RATHYATRA**

మరోవైపు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో కట్టుదిట్టమైన భద్రత మధ్య జగన్నాథుని 147వ రథయాత్ర ఈరోజు ప్రారంభమైంది. దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయ ప్రాంగణానికి తరలివచ్చారు. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ బంగారు చీపురుతో రథాల మార్గాన్ని శుభ్రపరిచి రథయాత్రను ప్రారంభించారు. జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రలను ప్రతిష్ఠించిన రథం తో 16 కిలోమీటర్ల మేర కొనసాగే ఊరేగింపును కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించారు.

NSD

**PM VISIT TO RUSSIA AND AUSTRIA**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపటి నుంచి రష్యా , ఆస్ట్రియాలో మూడు రోజుల అధికార పర్యటనకు బయలుదేరతారు. 22వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహించేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆహ్వానం మేరకు మోదీ తొలి విడతలో మాస్కోకు చేరుకుంటారు. నాయకులు ఇరు దేశాల మధ్య ఉన్న బహుముఖ సంబంధాలను సమీక్షిస్తారు. సమకాలీన ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపై అభిప్రాయాలను పంచుకుంటారు. రష్యా పర్యటన ముగించుకుని ప్రధానమంత్రి మంగళవారం ఆస్ట్రియా చేరుకుంటారు. వియన్నాలో పర్యటించే ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి స్వాగతం పలకడానికి తాను ఎదురుచూస్తున్నట్లు ఆస్ట్రియా ఛాన్సలర్ కార్ల్ నెహమ్మర్ తెలిపారు. సోషల్ మీడియా పోస్ట్ లో, ఆస్ట్రియా ఛాన్సలర్ మాట్లాడుతూ... నలభై ఏళ్ల తర్వాత భారత ప్రధానమంత్రి మొదటి పర్యటనగా మోదీ పర్యటన కు ప్రత్యేకత ఏర్పడిందని అన్నారు. ఇరు దేశాలు 75 సంవత్సరాల దౌత్య సంబంధాలను జరుపుకుంటున్నందున ఇది ఒక ముఖ్యమైన మైలురాయి

అని ఆయన అన్నారు. అనేక భౌగోళిక, రాజకీయ సవాళ్లపై ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా బలోపేతం చేసుకోవడం, సన్నిహిత సహకారం గురించి మాట్లాడే అవకాశం ఉంటుందని ఆస్ట్రియా ఛాన్సలర్ చెప్పారు. ఆస్ట్రియా ఛాన్సలర్ భావాలపై స్పందిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ చారిత్రాత్మక సందర్భానికి గుర్తుగా ఆస్ట్రియాను సందర్శించడం గౌరవంగా భావిస్తున్నట్లు సోషల్ మీడియా పోస్ట్ లో మోదీ పేర్కొన్నారు.

**NSD**

**TS - AP MEETING:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతర సమస్యల పరిష్కారానికి మూడు దశల్లో ఉన్నత స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు నిర్ణయించాయి. నిన్న సాయంత్రం హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మధ్య జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రుల నేతృత్వంలో మంత్రులు , సీనియర్ అధికారులతో కూడిన ఇరు రాష్ట్రాల ప్రతినిధుల మధ్య దాదాపు రెండు గంటల పాటు జరిగిన సమావేశంలో గత 10 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై చర్చించారు. సీనియర్ అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమావేశం అనంతరం మీడియాకు తెలిపారు.

NSD

**IMD- WEATHER**

ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, తూర్పు రాజస్థాన్, అరుణాచల్, అస్సాం, మేఘాలయ, మధ్య మహారాష్ట్ర, దక్షిణ కర్ణాటకలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. రేపటి నుండి బుధవారం వరకు

ఉత్తరాఖండ్, తూర్పు ఉత్తరప్రదేశ్, తూర్పు - పశ్చిమ మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్‌లలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, పశ్చిమ బెంగాల్ లోని హిమాలయ పర్వత ప్రాంతాల, సిక్కిం, మిజోరాం, త్రిపుర, బీహార్‌లలో జులై 10 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని శాఖ తెలిపింది. జులై 9 వరకు కోస్తా కర్ణాటకలో కూడా భారీ వర్షాలు కురుస్తాయని తెల్పింది. ఇదిలా ఉండగా ఢిల్లీలో నిన్న గరిష్టంగా 34 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత 27 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైందని వాతావరణ శాఖ తెల్పింది.

NSD

**CHAR DHAM YATRA - SUSPENDED**

భారీ వర్షాల నేపథ్యంలో భారత వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరిక ల మేరకు ఉత్తరాఖండ్‌లో కొనసాగుతున్న చార్ ధామ్ యాత్రను ఈరోజు రద్దు చేశారు. ఈ మేరకు గర్వాల్ డివిజనల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయాలకు వెళ్లే యాత్రికులు మరింత ముందుకు వెళ్లకుండా , ఎక్కడున్నారో అక్కడే ఉండాలని ఆయన కోరారు. వాతావరణ శాఖ భారీ వర్ష సూచన , వివిధ మార్గాల్లో కొండచరియలు విరిగిపడటం వంటి కారణాల దృష్ట్యా రిషికేశ్ దాటి ప్రయాణించవద్దని పాండే యాత్రికులకు విజ్ఞప్తి చేశారు. వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడే యాత్రికులు ముందుకు వెళ్లాలని సూచించారు. ఈరోజు, రేపు ఉత్తరాఖండ్‌లోని అన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ నిన్న హెచ్చరికలు జారీ చేసింది.

**NSD**

**J&K - KULGAM ENCOUNTER**

దక్షిణ కాశ్మీర్ కుల్గామ్ జిల్లాలో నిన్న జరిగిన రెండు వేర్వేరు ఎన్ కౌంటర్లలో ఐదుగురు ఉగ్రవాదులు హతమయ్యారని భద్రతా అధికారులు తెలిపారు. దక్షిణ కాశ్మీర్ జిల్లాలోని ఫ్రిసల్

చిన్నిగాం, మోదర్‌గామ్ ప్రాంతాల్లో ఈ ఎన్‌కౌంటర్లు జరిగాయని, హతమైన ఉగ్రవాదుల్లో ఒక టెర్రరిస్టు కమాండర్ కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఉగ్రవాదుల కదలికల గురించి ఇంటెలిజెన్స్ వర్గాల నిర్దిష్ట సమాచారం ప్రకారం మోదర్‌గామ్ గ్రామంలో సోదాలు జరుపుతున్నపుడు మొదటి ఎన్‌కౌంటర్ జరిగిందని, మధ్యాహ్నం తరువాత, ఫ్రిసల్ చిన్నిగాంలో మరో ఎన్‌కౌంటర్ జరిగిందని, కాశ్మీర్ జోన్ ఇన్స్ పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వికె బిర్ది ఆకాశవాణికి తెలియజేశారు. కాల్పులలో ఇద్దరు భద్రతా సిబ్బంది కూడా తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు. రెండు ప్రదేశాలలోను తనిఖీలు కొనసాగుతున్నాయి. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

NSD

**INDIA VS ZIMBABWE- 2ND T20**

పురుషుల క్రికెట్‌లో జింబాబ్వేతో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌లో భాగంగా హరారేలో ఈ రోజు సాయంత్రం రెండవ మ్యాచ్ జరుగుతుంది . భారత కాలమానం ప్రకారం మ్యాచ్ సాయంత్రం 4.30 లకు ప్రారంభమవుతుంది. కాగా, నిన్న జరిగిన మొదటి మ్యాచ్ లో జింబాబ్వే 13 పరుగుల తేడాతో టీంమిండియాను ఓడించి చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది. మహిళల క్రికెట్ లో సౌతాఫ్రికాతో జరుగుతున్న 3 మ్యాచ్ ల టి20 సిరీస్ లో భాగంగా రెండవ మ్యాచ్ చెన్నై లోని ఎం.ఏ చిదంబరం స్టేడియంలో ఈరోజు సాయంత్రం జరుగుతుంది. మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది. మొదటి మ్యాచ్ లో సౌతాఫ్రికా విజయాన్ని నమోదు చేసి 1-0 ఆధిక్యంలో కొనసాగుతోంది.

**NSD**

**BOXING:**

మాడ్రిడ్ లో నిన్న జరిగిన స్పెయిన్ గ్రాండ్ ప్రి పోటీల్లో భారత రెజ్లర్ వినేశ్ ఫోగాట్ మహిళల 50 కేజిల విభాగంలో బంగారు పతకాన్ని సాధించారు.

**NSD**

**SANJIO::DIVYA DP-I 07.07.2024**

**ODISHA - RATH YATRA**

In Odisha, the world-famous Rath Yatra of Lord Jagannath, Lord Balabhadra, Devi Subhadra and Lord Sudarshan is being held today in the holy town of Puri. The Grand Trunk Road of Puri where the three chariots of the Lords will be rolled has become a sea of devotees. President Droupadi Murmu has arrived at Puri to join the annual festival where lakhs of devotees from different parts of the world have congregated to pull the chariots scheduled at 5 this evening and have a holy darshan of the Lords. The chariots are positioned in front of the Lion's Gate of the Sri Jagannath temple and are ready to be taken to the Sri Gundicha temple, where they will remain for a week.

Meanwhile, the Odisha government has made all arrangements to ensure the festival proceeds smoothly and also for the President's visit. A crowd of about 10 to 15 lakh is expected at the festival venue. 180 platoons of security personnel have been deployed to look after the law and order and manage the crowds during the festival. Artificial Intelligence-based CCTV cameras have also been installed. A buffer zone has been planned for the President, while there's going to be a VIP zone for the Odisha Governor Raghubar Das, Chief Minister Mohan Charan Majhi and several other Union Ministers and other dignitaries. Two-day public holiday has been declared in Odisha by the state government for the Rath Yatra.

**Prakash Dash/Bhubaneswar/MAIL/1105 HRS.**

**SANJIO DP-I 07.07.2024**

**RATH YATRA- PREZ- VICE PREZ- PM**

President Droupadi Murmu, Vice- President Jagdeep Dhankhar and Prime Minister Narendra Modi have expressed greetings to all the countrymen on the start of the sacred Rath Yatra of Lord Jagannath today. In a social media post, President Murmu said that Today, countless Jagannath lovers from across the country and the world are enthusiastically waiting to see the three forms of God seated on the chariot. The President prayed to Lord Jagannath for everyone's happiness, peace and prosperity. In a social media post, the Vice-President Dhankhar said, Shri Jagannath Rath Yatra holds deep historical and cultural significance. He added that the Yatra is rooted in ancient Indian traditions, reflecting devotion, unity and rich heritage. The Vice-President prayed that the divine journey of Lord Jagannath bring health, happiness, and spiritual

fulfillment in people's life. Prime Minister Narendra Modi in a social media post bowed to Lord Jagannath. He prayed that Lord Jagannath's blessings constantly remain upon the country.

**<><>RAHISUDDIEN/0956**

**GUJ-RATHYATRA**

In Gujarat, the 147th Rath Yatra of Lord Jagannath commenced today amid tight security. Devotees in large numbers have thronged the temple premises to catch a glimpse of the deity. We have a report:

**(V/C-APARNA KHUNT)**

"***The world famous annual procession of Lord Jagannath began today in Ahmedabad in traditional zeal and fervor. Chief Minister Bhupendra Patel performed the Pahind vidhi, a symbolic ritual of cleaning the way for the chariots using a golden broom and flagged off the Rath Yatra. Idols of lord Jagannath, Balabhadra, and Subhadra were installed on the chariots and the 16 Kilometer long procession kicked off. Ahead of the procession, Union Home and Cooperation Minister Amit Shah participated in the Mangala Aarti at Jagannath temple in the Jamalpur area of Ahmedabad today morning. This time, more than 18,000 security personnel have been deployed to guard the procession. Aparna Khunt, Akashvani News, Ahmedabad."***

**APARNA KHUNT/ AHMEDABAD/ MAIL/ 0730**

**IMD- WEATHER**

India Meteorological Department has forecast isolated heavy rainfall over Uttarakhand, Himachal Pradesh, Uttar Pradesh, Punjab, East Rajasthan, Arunachal, Assam, Meghalaya, Madhya Maharashtra and South Interior Karnataka for today. More from our correspondent.....

**[V/C- RAHISUDDIN- HIN/ENG]**

***Heavy rainfall is also expected over Uttarakhand, East Uttar Pradesh, East and West Madhya Pradesh, Vidarbha and Chhattisgarh from tomorrow to Wednesday. IMD said, isolated heavy rainfall is very likely over Sub-Himalayan West Bengal, Sikkim, Mizoram, Tripura and Bihar till 10th July. Isolated very heavy rainfall is also predicted over Coastal Karnataka till 9th***

***<u>July. Meanwhile, weather in the National Capital Region remains pleasant. Delhi recorded 34 degree Celsius maximum and 27 degree Celsius minimum temperature yesterday. RAHISUDDIN RIHAN, AKASHVANI NEWS, DELHI.</u>***

Austria Chancellor Karl Nehammer has said that he is looking forward to welcoming Prime Minister Narendra Modi next week in Vienna. In a social media post, Austria Chancellor said that Mr. Modi's visit is a special honour as it marks the first visit by an Indian Prime Minister in over forty years. He added, it is also a significant milestone as both nations celebrate 75 years of diplomatic relations. Austria Chancellor said they will have the opportunity to talk about further deepening our bilateral relationship and closer cooperation on the many geopolitical challenges. In response to the Austrian Chancellor, Prime Minister Narendra Modi thanked him. In a social media post, Mr. Modi said, it is indeed an honour to visit Austria to mark this historic occasion.

<><><>

Telangana and Andhra Pradesh governments have decided to constitute high-level committees at three stages to resolve post-bifurcation issues. The decision was taken at a meeting between Telangana Chief Minister A. Revanth Reddy and his Andhra Pradesh counterpart N. Chandrababu Naidu in Hyderabad yesterday evening. A nearly two-hour-long meeting between the delegations of the two states led by the chief ministers and comprising ministers and senior officials discussed the issues pending for the last 10 years. Telangana Deputy Chief Minister Mallu Bhatti Vikramarka told the media after the meeting that it was decided to constitute a high-level committee comprising senior officials. The panel will be constituted in two weeks.

<><><>

The ongoing Char Dham Yatra in Uttarakhand will remain suspended today due to the heavy rain alert issued by the India Meteorological Department (IMD). Garhwal Divisional Commissioner Vinay Shankar Pandey issued an order in this regard late yesterday. He urged pilgrims en route to the temples to avoid proceeding further and stay where they are.

**SANJIO::DIVYA DP-I 07.07.2024**

**J&K - KULGAM ENCOUNTER**

In the Kashmir Valley, five terrorists were eliminated by security forces in twin encounters in south Kashmir's Kulgam district. The encounters at Frisal Chinnigam area and Motergam in the district had started yesterday in the afternoon after specific intelligence inputs about the presence of terrorists hiding in the areas. Inspector General of Police, Kashmir Zone, V K Birdi confirms to Akashwani News said that four terrorists were neutralized in Frisal Chinnigam area whereas one terrorist was gunned down by security forces at Motergam hamlet in Kulgam district. Two security force personnel grievously injured in the line of duty have also lost their lives during the ongoing gunfights. Meanwhile, the operations at both the encounter sites Motergam and in Frisal Chinnigam continues for the second day today to wipe-out any terrorist hiding in the areas. More details are awaited.

**<<<>>> Sunil Koul/SRINAGAR/MAIL/1124 HRS.**

**SANJIO DP-II 07.07.2024**

**T20 CRICKET MATCHES**

In Men's Cricket, India will take on Zimbabwe in the second of the five match T20 series in Harare, Zimbabwe, this evening. The match will start at 4.30 PM, IST. Zimbabwe currently hold a 1-Nil lead after registering a win over India by 13 runs in last match. In women's cricket, India will lock horns with South Africa in the second T20 of the three match series at the M.A Chidambaram stadium in Chennai this evening. The match is scheduled to begin at 7 PM. The Women in Blue aims to bounce back after a 12-run defeat to the Proteas in the first T20. The series decider and final T20 match is scheduled for Tuesday. The Indian women's team has already clean sweep the visitors in the ODI series and won the one-off Test match.

<><>**CB/VISHNU/NET1146 HRS**